కృష్ణకాలనీ : ఉద్యమకారుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

కృష్ణకాలనీ : జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి

కాటారం పోలీస్ స్టేషన్‌లో..

భూపాలపల్లి రూరల్ : జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

గణపురం : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మురళీధర్‌రావు

అవతరణోత్సవం

- భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- అమరవీరులకు నివాళులర్పించిన కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఊరూరా ఎగిరిన మువ్వన్నెల జెండా
- పలువురు పోలీసులకు సేవా పతకాలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని ఆయా మండలాలు, గ్రామాల్లో అమరవీరులకు నివాళులర్పించి, మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో ఆయా శాఖల జిల్లా అధికారులు అమరవీరుల స్తూపం, అంబేద్కర్, జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు అంకిత, సేవాభావంతో పనిచేసి అమరుల త్యాగాలకు సార్థకత ను చేకూర్చాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి 1.30 లక్షల దరఖాస్తులు స్వీకరించామని, అర్హులైన పేద

భూపాలపల్లి రూరల్ : రన్‌ను ప్రారంభిస్తున్న సింగరేణి జీఎం

కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామని అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో రాష్ట్రం అవతరించి పదేళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. అనంతరం ఎన్నికల విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, కేంద్ర, రాష్ట్రాలకు చెందిన వివిధ పతకాలను ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు సంపత్‌రావు, నారాయణనాయక్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. సింగరేణి ఏరియా జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ రన్‌ను నిర్వహించారు. అనంతరం తన కార్యాలయంలో జీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఇప్పటి వరకు 1,507 మంది మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్ కాగా 1,269 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందించామన్నారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, జీఎం కార్యాలయం సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రానున్న రోజుల్లో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయనున్నదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో జిల్లాలోని ఉద్యమకారులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సన్మానించారు. స్వరాష్ట్ర సాధనలో తమ కుటుంబాలను సైతం లెక్కచేయక పోరాడిన ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు దేవన్, నాయకులు బుర్ర కొమురయ్య, క్యాతరాజు సాంబమూర్తి, పైడిపెల్లి రమేశ్, చల్లూరి మధుకర్, ఆకుల మల్లేశ్, కౌన్సిలర్లు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ వెంకటరాణీ సిద్ధు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ఉద్యమ పటిమతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఆయన పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు జాతీయ జెండాను ఆవిష్కరిం సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జీ అఖిల, ఏవో అనిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరి సురేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్ తదితరులు పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయంలో ఇన్‌చార్జి సీఈవో నరేశ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించగా సూపరింటెండెంట్ విజయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయంలో నాయకురాలు కొరిమి సుగుణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ కార్యదర్శి మోటపలుకుల రమేశ్, నాయకులు సొత్కు ప్రవీణ్‌కుమార్, విజేందర్, చంద్రమౌళి, తిరుపతి, కొమురయ్య, పోశం తదితరులు పాల్గొన్నారు. గణపురం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మచ్చ సాంబమూర్తి, చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో సీఈ సిద్దయ్య, రవాణాశాఖ కార్యాలయంలో ఎంవీఐ సంధాని, చెల్పూర్ పీహెచ్‌సీలో డాక్టర్ స్వాతి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీల్లో కార్యదర్శులు, వివిధ యువజన సంఘాల బాధ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యా

ములుగురూరల్ : జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ, అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, ఆర్డీవో

లయాల్లో అధికారులు, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ బన్సోడా రాణీబాయి, పీఏసీఎస్‌లో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, సీఐ రాజేశ్వర్‌రావు ఎస్సై పవన్‌కుమార్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారుల ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు అయూబుద్దీన్, టీయూఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మసూద్ అలీ, నాయకులు ఆన్కరి ప్రభాకర్, అక్రముద్దీన్, జాగృతి మహేశ్, ముజాహిద్ ఖాన్, మేసినేని వెంకటేశ్వరరావు, సమ్మయ్య, గయాస్ ఖాన్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మల్హర్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ మలహల్‌రావు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, కొయ్యూర్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై నరేశ్, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామ్‌సుందర్, ఎంపీవో విక్రమ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. టేకుమట్ల తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ప్రసాద్, మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనిత, ఆర్ఐ సంతోష్, విజయ్ కుమార్, ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, ఇంతియాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. పలిమెల మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హేమ, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. చిట్యాల తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మొయినుద్దీన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద, పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లేశ్‌యాదవ్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతికుమార్, సివిల్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ జేడీ తిరుపతిరావు, ఎమ్మార్సీలో ఎంఈవో రఘుపతి, మండల కేంద్రంలో బీఆర్ఎస్ టౌన్ యూత్ అధ్యక్షుడు మాస్ రమేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గుట్ల తిరుపతి, గ్రామాల్లో కార్యదర్శులు, కుల సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. రేగొండ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పొన్నం లక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవికుమార్, మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సయ్య, డాక్టర్ హిమబిందు, గ్రామాల్లో కార్యదర్శులు తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. కాటారం పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగార్జున రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ తోటపల్లి ప్రశాంత్, ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీఐ నరేందర్, గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు, విద్యా సంస్థల్లో హెడ్మాస్టర్లు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎస్సై అభినవ్, ఎంపీడీవో బాబు, ఎంపీవో ఉపేంద్రయ్య, ఆర్ఐ వెంకటేశ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో..

అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్, ఎస్పీ శబరీష్ హాజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీ, సదానందం, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాకు వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. వేడుకల్లో డీఆర్‌డీఏ శ్రీనివాస్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ తుల రవి, సివిల్ సప్లై మేనేజర్ బీ రాంపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శబరీష్ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వందలాది మంది త్యాగాల ఫలితమన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీలు రాములు, రవీందర్, సీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, ములుగు జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్జిలు, న్యాయవాదులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి జడ్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పదేళ్ల పాటు సీఎంగా కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. తాడ్వాయి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జాతీయ జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వాణిశ్రీ, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, నాయకులు, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, జాతీయ జెండాను ఎగురవేశారు. ఏటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయంలో పీవో చిత్రామిశ్రా వేడుకల్లో పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల సమర్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వీ ఎల్లయ్య, దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, మహేశ్, చంద్రబాబు, బోజారావు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో ఏపీవో వసంతరావు, ఏవో దామోదర్‌స్వామి, మేనేజర్ శ్రీనివాస్, ఎస్‌వో రాజ్‌కుమార్, ఏఏవో సంతోష్ పాల్గొన్నారు. వేడుకల్లో జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ అంతటి విజయ, ఎంపీడీవో కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, తహసీల్దార్ జగదీశ్వర్, సీఐ రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంగపేట తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ వీరస్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణప్రసాద్, జూనియర్ కాలేజీ వద్ద ప్రిన్సిపాల్ వెంకటయ్య, రైతు సేవా సహకార సంఘ కార్యాలయంలో సీఈవో జగన్నాథరావు, జీపీల వద్ద ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు పంచారు. వేడుకల్లో డీటీ మల్లేశ్వర్‌రావు, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, ఆర్ఐ శ్రీనివాస్, సఫియా, కార్యదర్శులు పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలంలోని చల్వాయిలోని 5వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ పెదబాబు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సృజన్‌కుమార్, పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ ఎల్లారెడ్డి జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జెండాలను ఎగురవేశారు. వెంకటాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, తహసీల్దార్ సదానందం, గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలు వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కన్నాయిగూడెం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సలీం, డాక్టర్ అభినవ్, ఎస్సై సురేశ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. వెంకటాపురం (నూగూరు) మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గంపా రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకులు నర్సింహమూర్తి, మండల అధికార ప్రతినిధి డ|రా దామోదర్, సీనియర్ నాయకులు వీ లక్ష్మీనారాయణ, ముడుంబా శ్రీను, శాంతమూర్తి, శివాజీ, గద్దం వివేక్, చిట్టెం రవి తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రాణీబాయి

గోవిందరావుపేట : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి

మల్హర్ : జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రవికుమార్

టేకుమట్ల : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మల్లారెడ్డి

చిట్యాల : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ వినోద

తాడ్వాయి : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ వాణిశ్రీ

ఏటూరునాగారం : జెండాకు వందనం చేస్తున్న పీవో చిత్రామిశ్రా

మంగపేట : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వీరస్వామి

వెంకటాపూర్ : పాలంపేటలో..

కన్నాయిగూడెం : పీహెచ్‌సీలో..

వెంకటాపురం (నూగూరు) : జెండా వందనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఉత్తమ సేవలందించిన పోలీసులకు మెడల్స్

ములుగు, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఎస్పీ శబరీష్ ఆదివారం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందించిన అధికారులకు తన కార్యాలయంలో మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రాంతంలో ఉత్తమ సేవలు అందించిన ఎస్సై కొప్పుల తిరుపతికి శౌర్య పతకం, గొట్టె గోపీచందర్‌కు కఠిన సేవా పతకం దక్కిందని తెలిపారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో రెండు సంవత్సరాల పాటు సేవలందించినందుకు 14 మందికి అంత్రిక్ సేవా పతకం అందించగా అందులో వాజేడు ఎస్సై చావళ్ల వెంకటేశ్వర్లు ఉన్నారు. అలాగే పోలీస్ శాఖలో సుదీర్ఘ సేవలందించినందుకు అదనపు ఎస్పీ సదానందం, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ జలీల్ ఉత్తమ సేవా పతకాలు, ఏఎస్సై వేణుగోపాల్ సేవా పతకం అందుకున్నారు.


అదనపు ఎస్పీకి పతకాన్ని అందిస్తున్న ఎస్పీ శబరీష్

మరమ్మతు కోసం లక్నవరం నీటి విడుదల

అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

గోవిందరావుపేట, జూన్ 2 : లక్నవరం సరస్సు తూముల మరమ్మతు కోసం ఆదివారం ఐబీ అధికారులు నీటిని విడుదల చేశారు. తూములు లీకై నీరు వృథాగా పోతున్నా మరమ్మతుల పేరుతో అధికారులు నీటిని విడుదల చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత యాసంగిలో రొటేషన్ ప్రకారం కోట కాల్వ కింద 1900 ఎకరాలు తైబందీని అధికారులు ప్రకటించారు. నీరు వృథాగా దయ్యాలవాగు గుండా వెళ్తున్న క్రమంలో వాగుకు ఇరువైపుల రైతులు వరి సాగు చేసుకున్నారు. చివరి దశలో నీరందక వరి ఎండిపోతుండడంతో ఐబీ అధికారులను ఒక అడుగు నీటిని వదలాలని రైతులు అప్పటి సమయంలో కోరినా అధికారులు నీటిని వదలలేదు. అధికారుల నిర్లక్ష్యానికి వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయింది. తీరా వర్షాలు పడే ముందు తూముల మరమ్మతు అంటూ నీటిని విడుదల చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్ గెలుపును ఆపడం కాంగ్రెస్ వల్ల కాదు

కృష్ణకాలనీ, జూన్ 2 : తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపును ఆపడం కాంగ్రెస్ వల్ల కాదని ఆ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ అన్నారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో ఆదివారం ఆయన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్‌లో అధికార కాంగ్రెస్ ఓటర్లను ఎన్నో ప్రలోభాలకు గురి చేసినా వారు బీఆర్ఎస్‌ను గెలిపించారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో కాంగ్రెస్ మోసాలను గుర్తించి, బీఆర్ఎస్‌కు పట్టం కట్టిన ఓటర్లకు జనార్దన్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు దశాబ్ది ఉత్సవాల ముగింపు

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను సోమవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్నట్లు అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, అర్బన్, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఏటూరునాగారం, జూన్ 2 : ఛత్తీస్‌గఢ్ నుంచి బైక్‌పై వాజేడు మండలం టేకులగూడెం గ్రామానికి గుడుంబా తరలిస్తున్న ఒకరిని ఆదివారం రాత్రి పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తెలిపారు. టేకులగూడెం సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో గౌరారపు మోహనకృష్ణ గుడుంబా తీసుకువస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనంతో పాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో కానిస్టేబుల్స్ నవీన్, తిరుపతి, శ్రీనువాస్‌లు పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.

చెట్టును ఢీకొట్టిన బొలెరో

- మహిళ మృతి.. పలువురికి గాయాలు
- మేడారం వెళ్లి వస్తుండగా ఘటన

ఏటూరునాగారం, జూన్ 2 : మండలంలోని చిన్నబోయినపల్లి సమీపంలో ఆదివారం రాత్రి బొలెరో వాహనం చెట్టుకు ఢీకొట్టిన ఘటనలో మహిళ మృతి చెందగా మరో 10 మంది గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. మంగపేట మండలం రమణక్కపేటకు చెందిన చదలవాడ అనిల్, శ్రావణి దంపతుల ఇద్దరు కుమార్తెల పుట్టు వెంట్రుకల మొక్కులు చెల్లించేందుకు బొలెరో వాహనంలో మేడారం వెళ్లారు. కాగా, తిరుగు ప్రయాణంలో చిన్నబోయినపల్లి సమీపంలో ఇసుక లారీలు అడ్డు రావడంతో వాటిని తప్పించబోయి అదుపు తప్పి వాహనం చెట్టుకు ఢీకొట్టింది. దీంతో అనిల్ పెద్దమ్మ చదలవాడ రమణ (60) మృతి చెందింది. అనిల్, శ్రావణితో పాటు మరో ఎనిమిది మంది గాయపడ్డారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఏటూరునాగారంలోని సామాజిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం అక్కడి నుంచి కొంతమందిని వరంగల్‌కు తరలించారు.

రమణ (ఫైల్)

విద్యార్థులకు సన్మానం

మంగపేట, జూన్ 2 : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జ్వాలా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేశ్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేశ్, గౌరవ సలహాదారులు కోలగట్ల నరేశ్ రెడ్డి, సయ్యద్ బాబా, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య, హెచ్ఎంలు పోడెం మేనక, గడ్డి శ్రీనివాస్, భద్రయ్య, శ్రీధర్, అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మకు బోనాలు

వాజేడు, జూన్ 2 : మండల పరిధిలోని ప్రగళ్లపల్లిలో చెరువు కట్టపై వెలసిన కట్ట మైసమ్మ జాతర ఆదివారం ముగిసింది. వెంకటాపురం, వాజేడు మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు జాతరకు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో ఆలయం వద్ద భక్తులతో పరిసరాలు సందడిగా మారాయి. సమ్మక్క, సారక్క, పోతురాజు, ఎల్లమ్మ, శివసత్తుల పూనకాలతో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. కోళ్లు, మేకలు బలిచ్చి భోజనాలు చేశారు. శుక్రవారం సాయంత్రం ప్రారంభం అయిన జాతర ఆదివారం కన్నుల పండువగా ముగిసింది.

నాంచారమ్మ తిరుగువారం పూజలు

వెంకటాపూర్, జూన్ 2 : మండలంలోని రామాంజాపూర్ గ్రామ శివారులోని నాంచారమ్మ గుడిలో ఆదివారం తిరుగువారం జాతరలో ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. అనంతరం రాజు, ఆలయ కమిటీ సభ్యులు కేతిరి భిక్షపతి, పల్లకొండ భాస్కర్, పాలకుర్తి సురేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, మానుపాటి రమేశ్, రాజు, కుమారస్వామి, ప్రశాంత్, గంగయ్య, గణేశ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లైయింట్లు అయినా శ్రీ 1. జలవంచ సీతారాం తండ్రి రామకిష్టయ్య, 2. సాలగ్రామ లక్ష్మి, W/O లేట్ ఉమేష్, 3. రామగుండం లక్ష్మీనారాయణ, S/o. చంటయ్య, 4. మారుపాక జయ, W/o సత్యనారాయణ, 5. రామగుండం సత్యనారాయణ, S/o చంటయ్య, మోతేరం దుర్గా రాణి, W/o రాజేశ్వర్ రావు అందరు R/O కాళేశ్వరం గ్రామం మహదేవపూర్ మండలం భూపాలపల్లి జిల్లా గారు మజీద్ పల్లి గ్రామమూ శివారు యందు సర్వే నంబర్: 58 విస్తీర్ణం ఏ. 0.16 గుంటలు భూమి హుస్సేనీ బీ W/o వాలి మొహమ్మద్ మరియు వారి కుమారులు అయిన 1. మహమ్మద్ నబీ, 2. దిన్ మొహమ్మద్, 3. రాజ్ మహ్మద్, R/o కాళేశ్వరం గ్రామం మహదేవ్ పూర్ మండలం, జిల్లా: భూపాలపల్లి వారి వద్ద రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ no: 747/2011, తేదీ: 23.05.2011 ద్వారా కొనుగోలు చేసియున్నారు. అట్టి డాక్యుమెంట్ నందు హుస్సేని బీ యొక్క ముగ్గురు కుమారులు సాక్షులుగా సంతకం చేసి వున్నారు. సదరు భూమిని ఇటీవల హుస్సేనీ బీ యొక్క కుమారులు కుమ్మక్కై ఎటువంటి అధికారం లేకుండా కొంత మంది అసాంఘిక శక్తులతో ఆక్రమించుకోవడానికి ప్రయత్నించగా నా యొక్క క్లైయింటు గౌరవ జూనియర్ సివిల్ జడ్జి భూపాలపల్లి కోర్టులో O.S. no: 202/2022 గల దావా వేసి వున్నారు. అట్టి కేసులో సంబంధిత వ్యక్తులకు సమ్మన్లు, నోటీసులు జారీఐనవి, మరియు న్యాయస్థానంలో పెండింగ్ ఉన్నది, కానీ మరల సదరు హుస్సేనీ బీ యొక్క కుమారులు మహమ్మద్ నబీ తదితరులు ఇట్టి విషయాన్ని కప్పిపుచ్చి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, సదరు భూమిని నాల కన్వర్షన్ చేసి మోసపూరితంగా ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు నా క్లైంట్ల దృష్టికి వచ్చినది. సదరు భూమి పై నా క్లైయింట్ల కు తప్ప ఎవరికీ ఎటువంటి అధికారం లేదు. కావున సదరు భూమిపై నా క్లైయింట్లు కాక ఎవరైనా ఎటువంటి లావాదేవీలు చేసినవో అవి చట్టరీత్యా చెల్లనేరవు, మరియు వారు తదుపరి నా క్లైంట్ చట్టరీత్యా తీసుకోబోవు చర్యలకు బాధ్యులు కాగలరని ఈ ప్రకటన్ ద్వారా హెచ్చరించడమైనది. తేది:02.06.2024

Sd/- K.V.L.N. HARI BABU
Advocate, Manthani
Cell: 9014222255

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Wanted Pharmacist, Financial Counsellors, Personal Assistant, Nursing Staff, Typist, for a reputed Hospital. Cont: 7337313271, 9949499959.
NTW-00

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724

WANTED FEMALE TELECALLERS

★Urgent Requirement for ICICI, HDFC Bank Personal Loans Fresher Female Tele-Callers, Vacancies: 40, Sal+Inc. etc.., Job Location: HNK, Cont: 8886188690.
NTW-5697

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565